

సమావేశంలో మాట్లాడుతున్న కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్

## మానవ అక్రమ రవాణాకు పాల్పడితే జైలుకే

హనుమకొండ, నవంబర్ 7 : మానవ అక్రమ రవాణాకు పాల్పడిన వ్యక్తులకు కఠిన శిక్షలు పడేలా చూస్తున్నామని కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజు అన్నారు. మంగళవారం సుబేదారిలోని అశుంత భవన్‌లో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సమితి గర్ల్స్ అడ్వకేసి యాక్షన్ కార్యక్రమంలో భాగంగా సంస్థ కోఆర్డినేటర్ బత్తుల కరుణ అధ్యక్షతన మానవ అక్రమ రవాణా నిర్మూలనపై వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజ్ మాట్లాడుతూ అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులు చట్టాన్ని ఆసరాగా చేసుకుని చాలా సందర్భాల్లో శిక్ష నుంచి తప్పించుకుంటున్నారన్నారు. తగిన ఆధారాలతో నేరాన్ని నిరూపించేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యంగా బాధితులకు ప్రభుత్వ శాఖల నుంచి అందాల్సిన నష్టపరిహారం, ఇతర సౌకర్యాలను అందించాలన్నారు. జిల్లాలో మానవక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తుల జాబితా రూపొందించి, వారిపై నిఘా పెంచుతామన్నారు. కాగా, 18 ఏళ్లలోపు బాలలు అక్రమ రవాణాకు గురైతే వారికి పునరావాస చర్యలు తీసుకోవడానికి పోలీసులు సహకరించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అన్నమనేని అనిల్‌చందర్‌రావు కోరారు. డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ అక్రమ రవాణా బాధితులకు నష్టపరిహారం అందేలా చూస్తామన్నారు. కార్యక్రమానికి హాజరైన అధికారులకు ఐటీపీఏ ఆక్ట్ 1956 అక్రమ రవాణా నిర్మూలనలో పోలీసుల పాత్రపై ప్రాజెక్టు కోఆర్డినేటర్ బత్తుల కరుణ, ప్రాజెక్టు అధికారి ఎర్ర శ్రీకాంత్ పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏహెచ్‌టీయూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రావు, సాంఘిక సేవా సంస్థ కోఆర్డినేటర్లు ఈసంపల్లి సుదర్శన్, బెజ్జంకి ప్రభాకర్, షీ టీమ్స్ ఎస్సైలు విద్యాసాగర్, కుమార స్వామి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్సైలు ఫసియుద్దీన్, మల్లేశం పాల్గొన్నారు.

## కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీకి అభినందనలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 7: కాకతీయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీగా ఎన్నికైన ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావుకు బీఆర్ఎస్వీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, ఫిజికల్ డైరెక్టర్ మట్టెడ కుమార్, ఎర్ర సుమన్, కేయూ నాయకులు కేతపాక ప్రసాద్, జగదీశ్ పాల్గొన్నారు.

## వరంగల్ వీల్ అలైన్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చిరంజీవి



హనుమకొండ చౌరస్తా, నవంబర్ 7 : వరంగల్ వీల్ అలైన్మెంట్ అసోసియేషన్(డబ్ల్యూడబ్ల్యూఏ) అధ్యక్షుడిగా తండా చిరంజీవి(శ్రీరామ వీల్ టెక్)ని ఎన్నుకున్నారు. మంగళవారం హనుమకొండలో జరిగిన షాపు యజమానుల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా శశికళాధర్(మహావీర వీల్స్), కోశాధికారిగా భూపతిరెడ్డి(చక్ర వీల్స్), ఉపాధ్యక్షులుగా అఖిల్ (సూపర్ వీల్స్), అన్వర్(గౌస్ అండ్ సన్స్ వీల్స్), సంపత్(వీల్ టెక్), అడ్వైజర్లుగా ప్రవీణ్ (తిరుమల వీల్స్), అనిల్(అనిల్ వీల్స్), బషీర్(టెక్నో వీల్స్), సాజిద్ (వండర్ వీల్స్), నరసింహ(నాయక్ వీల్స్) ఎన్నికయ్యారు. అనంతరం సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు.



కేయూలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్

## విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 7: హైదరాబాద్ ఈ నెల 11న జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని కేయూ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ పిలుపునిచ్చారు. కేయూలో మంగళవారం మాదిగ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ సంకినేని వెంకట్ అధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ విశ్వరూప మహాసభకు ప్రొఫెసర్లు, మేధావులు, మాదిగ ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో ప్రొఫెసర్ కనకరత్నం, రాజ్‌కుమార్, శ్రీనివాస్, జులా సత్యం, ఒంటేరు రవీందర్, రమేశ్, భిక్షపతి, లింగయ్య, సంజీవ్, మోహన్, చంద్రమౌళి, నాగేశ్వర్, ప్రవీణ్, రవీందర్, కుమార్, సుధాకర్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు బొడ్డు దయాకర్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి, వడ్డేపల్లి మధుకర్, మంద వీరస్వామి, కుమ్మరి శ్రీనాథ్ పాల్గొన్నారు.

# 'దాస్యం' గెలుపు కోసం జోరుగా ప్రచారం

- వాడవాడలా తిరుగుతున్న బీఆర్ఎస్ శ్రేణులు
- 11వ డివిజన్‌లో చీఫ్‌విప్ సతీమణి ప్రచారం
- వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలని వినతి

వరంగల్, నవంబర్ 7 : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. మంగళవారం నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దాస్యం వినయ్‌భాస్కర్ సతీమణి దాస్యం రేవతి 11వ డివిజన్‌లోని రాజీవ్ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. దాస్యం వినయభాస్కర్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం పరితపించే వినయ్‌భాస్కర్‌ను మరోసారి ఆశీర్వదించాలన్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు ఎండీ షఫీ, మాలకుమ్మరి పరశురాములు, మహిళలు పాల్గొన్నారు.

**29వ డివిజన్‌లో..**

గిర్మాజీపేట : దాస్యం వినయ్‌భాస్కర్ గెలుపు కోసం 29వ డివిజన్‌లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి, ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఇజ్జగిరి భీమరాజు, గొర్రె కుమార్, మంద చంటి, మైదం కరుణాకర్, గొర్రె అరుణ్, శివాజీ, వరుణ్, ఆనంద్, రిషిక పాల్గొన్నారు.

**5వ డివిజన్‌లో..**

హనుమకొండ చౌరస్తా : వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్ పిలుపునిచ్చారు. 5వ డివిజన్ కుమార్‌పల్లి తోటబడి సమీపంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ చేసిన అభివృద్ధి, కేసీఆర్ అందిస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి మిర్యాల్‌కార్ దేవేందర్, డివిజన్ అధ్యక్షుడు బొల్లపెల్లి చందర్, ఉపాధ్యక్షుడు పండుగ సాగర్, రావుల సమ్మయ్య, ప్రభాకర్, నరేశ్, షఫీ, మీనయ్య, రాజు పాల్గొన్నారు.



వరంగల్ : 11వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న దాస్యం రేవతి



గిర్మాజీపేట : 29వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు సదాంత్



హనుమకొండ చౌరస్తా : దాసరివాడలో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్

# సంక్షేమం, అభివృద్ధే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- కార్పొరేటర్ చెన్నం మధు
- బీఆర్ఎస్వీ 6వ డివిజన్ కమిటీ నియామకం



నూతన కమిటీకి నియామక పత్రం అందజేస్తున్న చెన్నం మధు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 7 : బీఆర్ఎస్ అందిస్తున్న సంక్షేమ ఫలాలు, చేస్తున్న అభివృద్ధే మళ్లీ గెలిపిస్తాయని 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు అన్నారు. చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్వీ కోఆర్డినేటర్ బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో 6వ డివిజన్ బీఆర్ఎస్వీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇన్‌చార్జిగా మసూద్ పాషా సయ్యద్, ప్రెసిడెంట్‌గా హరీశ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చెన్నం మధు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కపిలవాయి రాంబాబు మాట్లాడుతూ వినయ్‌భాస్కర్ బడుగు, బలహీన వర్గాల నాయకుడన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. అభివృద్ధిలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. 60 గ్యారెంటీలు ఇచ్చినా కాంగ్రెస్‌ను ఇక్కడి ప్రజలు ఎవరూ నమ్మరన్నారు. వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మనదేననిఅన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సుమన్, నాయకులు పస్తం అనిల్, పిట్టల కల్యాణ్, యూత్‌నాయకులు పాల్గొన్నారు.

## 'దాస్యం' గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణుల పూజలు

కాజీపేట, నవంబర్ 7 : చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ భారీ మెజార్టీతో గెలుపొందాలని కాజీపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మెట్టుగుట్టపై మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గబ్బెట శ్రీనివాస్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉన్న వినయన్న ఈ సారి ఎన్నికల్లో 50వేల మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఆయనకు శ్రీ మెట్టు రామలింగేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు గాజుల విజయ్, కొంపెల్లి లక్ష్మణ్, శరత్, దయాకర్, సునంద్, సిద్ధు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేయాలి : కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, నవంబర్ 6 : ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో ఓటు హక్కు నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీపావళి రోజు దీపాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఇండస్ట్రియల్ మేనేజర్ హరిప్రసాద్, శ్రీధర్, వివిధ కాలేజీల ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీదేవి, శ్రీనివాస్, సూర్యనారాయణ పాల్గొన్నారు. అలాగే, జిల్లాలోని దివ్యాంగులు, వృద్ధుల ఓటు వినియోగంపై వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమాధికారి కే మధురిమ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే శాసనసభ ఎన్నికల్లో దివ్యాంగులు, వృద్ధులు ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రత్యేక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఆశ్రమాల్లో ఉండే దివ్యాంగులు, వృద్ధులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేలా జిల్లా సంక్షేమ అధికారి చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో మెప్మా పీడీ భద్రునాయక్, కే అనితారెడ్డి, లక్ష్మీకాంతారెడ్డి, ఎస్ ప్రవీణ్ కుమార్, స్వప్నా మాధురి, వివిధ ఆశ్రమాల నిర్వాహకులు పాల్గొన్నారు.



ఆశ్రమ నిర్వాహకులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

**రెండు పోలింగ్ కేంద్రాల మార్పు**

పశ్చిమ నియోజకవర్గంలోని రెండు పోలింగ్ కేంద్రాలను మార్చినట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. న్యూరాయపురలో యునానీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన 76, 77 పోలింగ్ కేంద్రాలను బ్రైని స్టార్స్ హైస్కూల్‌కు మార్చినట్లు తెలిపారు. కాగా, హైదరాబాద్ నుంచి ఎన్నికల పరిశీలకులు అజయ్, వీ నాయక్, దీపక్ మిశ్ర, ఆర్ బాలకృష్ణన్, డీజీపీ అంజనీ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, డీఆర్‌వో గణేశ్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఆర్‌డీవో శ్రీనివాస్ కుమార్, డీసీవో నాగేశ్వర్‌రావు, ఎక్సైజ్ శాఖ అధికారి చంద్రశేఖర్, ప్రసాద్ పాల్గొన్నారు.